Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

RIGHT TO INFORMATION

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

**No. 54]** **AMARAVATI, MONDAY, 16th DECEMBER , 2019.**

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th December, 2019.

## L. A. BILL No. 54 of 2019.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH UNIVERSITIES ACT, 1991, SRI PADMAVATHI MAHILA VISWA VIDYALAYAM (WOMEN'S UNIVERSITY) ACT, 1983, THE DRAVIDIAN UNIVERSITY ACT, 1997, JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITIES ACT, 2008.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth(70th) year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Universities Acts (Amendment) Act, 2019. Short tiltle and commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from 24th October, 2019.

**2.** In the Andhra Pradesh Universities Act, 1991, in section 18, in sub-section (1), after item (v) under Class I - Ex-Officio Members, the following shall be inserted, namely,- Amendment) of Section 18, Act 4 of 1991.

"(vi) Chairman, Andhra Pradesh State Council of Higher Education or his nominee"

Amendment of Section 12, Act 16 of 1983.

3. In Sri Padmavathi Mahila Viswa Vidyalayam (Women's University) Act, 1983, in section 12, in sub-section (2), under statute 2, after, item (vii) under Class I - Ex-Officio Members, the following shall be inserted, namely,-

"(viii) Chairman, Andhra Pradesh State Council of Higher Education or his nominee.

Amendment of Section 17, Act 30 of 1997.

4. In The Dravidian University Act, 1997, in section 17, in sub-section (2), under statute 4, after item (vi) under Class I - Ex- Officio Members, the following shall be inserted, namely,-

"(vii) Chairman, Andhra Pradesh State Council of Higher Education or his nominee."

Amendment of Section 11, Act 30 of 2008.

5. In Jawaharlal Nehru Technological Universities Act, 2008, in section 11, in sub-section (1), after item (v) under Class I - Ex- Officio Members, the following shall be inserted, namely,-

"(vi) Chairman, Andhra Pradesh State Council of Higher Education or his nominee."

Repeal of Ordinance No. 6 of 2019.

6. The Andhra Pradesh Universities Acts (Amendment) Ordinance, 2019, is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

At present, the Chairman of Andhra Pradesh State Council of Higher Education (APSCHE) is completely unaware of the changes and developments taking place in the various Universities. His membership in the Executive Councils of the Universities will strengthen the academic and administrative functioning of the Public Universities.

The Chairman of APSCHE has already an Ex-officio member in the executive councils of RGUKT-AP and the recently formed Urdu University. The Chairman of APSCHE plays a key role in improving the Higher Education in the State while coordinating all academic matters between the Government on one hand and the Universities on the other hand.

Whenever tenure of the nominated members of the Executive Councils expire, the Ex-officio members have to conduct the council meetings for which quorum is necessary. Sometimes, lack of quorum is also proving to be a detriment. Thus, even on this ground, having the Chairman of APSCHE in the Executive Councils of all the Universities is desirable.

The present proposal seeks to incorporate the Chairman of Andhra Pradesh State Council of Higher Education (APSCHE) or his nominee as Ex-officio member under Class-I in the composition of the Executive Councils of the State Universities (Conventional & Specialized).

Accordingly, Government have decided to amend the provisions concerned university Acts, i.e section 18 of Andhra Pradesh Universities Act, 1991, section 12 of Sri Padmavathi Mahila Viswa Vidyalayam (Women's University) Act, 1983, Section 17 of The Dravidian University Act, 1997 and section 11 of Jawaharlal Nehru Technological Universities Act, 2008, suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, The Andhra Pradesh Universities Acts (Amendment) Ordinance, 2019 (A.P. Ordinance No.6 of 2019) was promulgated by the Governor on the 24th October, 2019.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER OF EDUCATION

# MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2019., after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH**
MINISTER FOR EDUCATION

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 54వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ (ఉమెన్స్ యూనివర్సిటీ) చట్టము, 1983, ద్రవిడ విశ్వవిద్యాలయ చట్టము, 1997, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008లను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బయవ (70) సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టముల (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2019 అక్టోబరు, 24వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2\. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991లోని 18వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (1)లోని అంశము (v) తరువాత, తరగతి I - పదవిరీత్యా సభ్యులు అనుదాని క్రింద ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

18వ పరిచ్ఛేదమునకు సవరణ. 1991లో 4వ చట్టము.

"(vi) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిలు ఛైర్మను లేదా అతని నామనిర్దేశితుడు."

3\. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ (ఉమెన్స్ యూనివర్సిటీ) చట్టము, 1983లోని 12వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (2)లోని పరినియమము 2 క్రింద, అంశము (vii) తరువాత, తరగతి I - పదవిరీత్యా సభ్యులు అనుదాని క్రింద ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

12వ పరిచ్ఛేదమునకు సవరణ. 1983లో 16వ చట్టము.

"(viii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిలు ఛైర్మను లేదా అతని నామనిర్దేశితుడు."

4\. ద్రవిడ విశ్వవిద్యాలయ చట్టము, 1997లోని 17వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (2)లోని పరినియమము 4 క్రింద, అంశము (vi) తరువాత, తరగతి I - పదవిరీత్యా సభ్యులు అనుదాని క్రింద ఈ క్రింది దానిని చొప్పించవలెను. అదేదనగా,-

17వ పరిచ్ఛేదమునకు సవరణ. 1997లో 17వ చట్టము.

"(vii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిలు ఛైర్మను లేదా అతని నామనిర్దేశితుడు."

5\. జవహర్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008లోని 11వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (1)లోని అంశము (v) తరువాత, తరగతి I - పదవిరీత్యా సభ్యులు అనుదాని క్రింద ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

11వ పరిచ్ఛేదమునకు సవరణ. 2008లోని 30వ చట్టము

"(vi) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిలు ఛైర్మను లేదా అతని నామనిర్దేశితుడు."

6\. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టముల (సవరణ) అధ్యాదేశము, 2019ని ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

2019లోని 6వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు-కారణాలు

వివిధ విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న మార్పులు మరియు పరిణామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిలు ఛైర్మన్ (ఏపీఎస్‌సీహెచ్ఈ)కు పూర్తిగా తెలియదు. విశ్వవిద్యాలయాల కార్యనిర్వాహణ కౌన్సిలులో ఆయన సభ్యత్వం, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విద్యా విషయక మరియు పరిపాలన నిర్వహణను పటిష్టపరుస్తోంది.

ఏపీఎస్‌సీహెచ్ఈ ఛైర్మన్, ఆర్‌జీయుకెటీ-ఏపీ మరియు ఇటీవల ఏర్పాటు చేసిన ఉర్దూ విశ్వవిద్యాలయం కార్యనిర్వాహణ కౌన్సిల్‌లలో పదవిరీత్యా ఇప్పటికే సభ్యునిగా ఉన్నారు. ఏపీఎస్‌సీహెచ్ఈ ఛైర్మన్, ఒకవైపు ప్రభుత్వము మరియు మరో వైపు విశ్వవిద్యాలయాల మధ్య అన్ని విద్యా విషయక అంశాలను సమన్వయపరుస్తూ రాష్ట్రంలో ఉన్నత విద్యను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించడం జరుగుతుంది.

కార్యనిర్వాహక కౌన్సిల్‌లోని నామనిర్దేశ సభ్యుల పదవీ కాలం ముగిసినప్పుడు, పదవిరీత్యా సభ్యులు నిర్వహించే కౌన్సిల్ సమావేశాలకు కోరం తప్పనిసరి, కొన్నిసార్లు కోరం లేకపోవడం నష్టం కలిగిస్తుందని కూడా నిరూపితమవుతున్నది. ఆ ప్రకారంగా, ఈ ప్రాతిపదికన కూడా, అన్ని విశ్వవిద్యాలయాల కార్యనిర్వాహణ కౌన్సిల్‌లలో ఏపీఎస్‌సీహెచ్ఈ ఛైర్మన్ ఉండటం వాంఛనీయమైంది.

రాష్ట్ర విశ్వవిద్యాలయాల (సాంప్రదాయక మరియు ప్రత్యేకితమయిన) కార్యనిర్వాహణ కౌన్సిల్‌ల కూర్పులో క్లాస్-I ప్రకారం, పదవిరీత్యా సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిల్ ఛైర్మన్ (ఏపీఎస్‌సీహెచ్ఈ) లేదా అతనిచే నామనిర్దేశం చేయబడినవారిని అందులో చేర్చాలని ప్రస్తుత ప్రతిపాదన కోరుతున్నది.

తదనుసారంగా, సంబంధిత విశ్వవిద్యాలయ చట్టాల నిబంధనలు అంటే, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టం, 1991లోని 18వ పరిచ్ఛేదమును, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ (ఉమెన్స్ యూనివర్సిటీ) చట్టము, 1983లోని 12వ పరిచ్ఛేదమును, ద్రవిడ విశ్వవిద్యాలయ చట్టము, 1997లోని 17వ పరిచ్ఛేదమును మరియు జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008లోని 11వ పరిచ్ఛేదమును సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, అపుడు సమావేశంలో లేనందుననూ, పై నిర్ణయాన్ని సత్వరమే అమలులోకి తీసుకురావాలని నిర్ణయించినందుననూ, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల (సవరణ) అధ్యాదేశము, 2019 (2019లోని ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము నెం.6) 2019 అక్టోబరు, 24వ తేదీన గవర్నరు జారీచేశారు.

సదరు అధ్యాదేశం స్థానంలో మరియు పై నిర్ణయాలను అమలుచేయాలని ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

డా. ఆదిమూలపు సురేష్

విద్యాశాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టముల (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.